తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
26 జూన్ 2026
పేజీలు : 8



## పల్స్ పోలియో శిక్షణా శిబిరం:వైద్యాధికారి : డాక్టర్ వేణుగోపాల్ నాయక్



**హుజూర్ నగర్ జూన్ 25 (జనంసాక్షి):** జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా శిబిరం పట్టణంలో ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ఇంటింటి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిక్షణలో పోలియో చుక్కల పంపిణీ విధానం, బూత్ నిర్వహణ, ఇంటింటి సందర్శనలు, సంచార కుటుంబాల గుర్తింపు, రిపోర్టుల నిర్వహణ, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సిబ్బందికి వివరించారు. తల్లిదండ్రులు జూన్ 28న తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో మందు వేయించేటట్లు చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ , పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పద్మ , సూపర్ వైజర్లు ఇందిరాల రామకృష్ణ , ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి నదిలో విజయవాడ యువకుడి మృతి



**భద్రాచలం జూన్ 25 (జనంసాక్షి)**

భద్రాచలంలోని గోదావరి నదిలో గురువారం విజయవాడకు చెందిన సాయి జ్ఞానేష్ అనే యువకుడు మృతి చెందాడు. తొలుత ఉదయం సమయంలో గుర్తు తెలియని మృతదేహం కనిపించినట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలంకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ మృతదేహం సాయి జ్ఞానేష్ దేనని నిర్ధారించారు. కాగా సాయి జ్ఞానేష్ విజయవాడలో డిగ్రీ చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు. తండ్రి భాస్కర్ విజయవాడ పోలీసు విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. సాయి ఈ నెల 22న హాస్టల్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లకుండా బస్సు ఎక్కి భద్రాచలం చేరుకున్నాడు. సాయి గురించి విజయవాడలో వెతికినా కుటుంబ సభ్యులకు ఆచూకీ లభించలేదు. అనంతరం బస్టాండు సీసీ కెమెరాల్లో భద్రాచలం బస్సు ఎక్కినట్లు గుర్తించి భద్రాచలంలో భాస్కర్ సమీప బంధువులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు మూడు రోజులుగా గాలిస్తుండగా గురువారం ఉదయం మృతదేహం లభ్యమైంది. కాగా కుటుంబ సభ్యులు భద్రాచలంలోనే సాయి జ్ఞానేష్ మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేసారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆదర్శంగా నిలిచిన బాచుప్పల సర్పంచ్

### పాఠశాలలో 3 నుండి18 కి పెరిగిన అడ్మిషన్స్

**రామన్నపేట, జూన్ 25 (జనంసాక్షి):**
మండలంలోని బాచుప్పల గ్రామ సర్పంచ్ మాధవి భూపాల్ పలువురికి ఆదర్శంగా నిలిచారు. తన కుమార్తెను గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతిలో చేర్పించారు. ప్రాథమిక పాఠశాలలో 3 ఉన్న అడ్మిషన్స్ గ్రామ సర్పంచ్ చొరవతో 15 కు పెరిగింది. ఆ ఊరి సర్పంచ్ కూతురు ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఉద్విత ను తమ ఊరి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడమే కాకుండా పేరెంట్స్ తో కలిసి తమ పాఠశాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో గ్రామంలోని పలువురు తల్లిదండ్రులందరిచే తీర్మానం చేయించి గ్రామంలోని 15 మంది విద్యార్థులను చేర్పించి అందరికి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు కూడా తమ పిల్లలను చేర్పించారు. ఇప్పుడు బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 18 కి చేరింది. ర్పంచ్ మాధవీ భూపాల్ కోరారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులందరికీ పాఠశాల హెచ్ఎం ఓర్సు వెంకటయ్య నోటు బుక్స్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందేనబోయిన మహేశ్వరి రవి, ఉపాధ్యాయులు శిరీష, అన్గన్వాడి టీచర్ నాగమణి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొప్పోలు గ్రామంలో ఓటర్ల జాబితా సవరణ ఫారాల పంపిణీని పరిశీలించిన ఎంఆర్ఓ కరుణశ్రీ



**గుర్రంపోడు, జూన్ 25, జనంసాక్షి :** గుర్రంపోడు మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ,గణన ఫారాల పంపిణీ ప్రక్రియను గుర్రంపోడు మండల రెవెన్యూ అధికారి కరుణశ్రీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా అని బూత్ లెవెల్ అధికారులు పంపిణీ చేస్తున్న ఫారాలను ఆమె నిశితంగా తనిఖీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ఓటర్ల వివరాల సేకరణ పారదర్శకంగా జరగాలని, గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

## కోదాడ- చింతిరియాల రూట్‌లో బస్సుల కొరత

### ఫ్రీ బస్‌తో మహిళల రద్దీ: డ్రైవర్ల అవస్థలు, అస్తవ్యస్త రోడ్లు

**మేళ్లచెరువు జనం సాక్షి :**
కోదాడ నుంచి చింతిరియాల వరకు కేవలం రెండు బస్సులే తిరుగుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫ్రీ బస్ పథకం అమలుతో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో బస్సుల్లో కిక్కిరిసిన పరిస్థితి నెలకొంది.డ్రైవర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దానికి తోడు రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటంతో గుంతల్లో బస్సు ఊగిసలాటకు ప్రయాణికులు, డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారు. తలకు మించిన భారంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీకి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచాలని, రోడ్లని బాగు చేయాలని ప్రయాణికులు, డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలు అందిపుచ్చుకోవాలి

### మంద కష్ణ మాదిగ



**బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలు అందరూ అందిపుచ్చుకోవాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ 40 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సమావేశంలో పినపాక నియోజకవర్గం ఇంచార్జి కొమ్ము హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండల మాదిగలందరూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. స్థానిక మండల ఇన్చార్జి రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ మాట్లాడుతూ జులై 7 వ తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మాదిగ పల్లెలో పండగ లాగా జరుపుకోవాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు తెలిపారు. మాదిగ పల్లెలో చదువుకునే పిల్లల్ని ప్రోత్సహించాలని, అక్షరమే ఆయుధమని అందుకొరకు చదువుకోవాలని అన్నారు. త్వరలోనే బూర్గంపహాడ్ మండల కమిటీ ఎన్నిక నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో స్థానిక మాదిగలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి గ్రామం, మొరంపల్లి బంజర గ్రామ మాదిగలు కనుక సీతారామయ్య, తోకల లక్ష్మీనారాయణ, తోకల సురేష్, కనుక సాయి తేజ, కనుక శ్రీరామ్, కొప్పుల వెంకటేశ్వర్లు, కొడుతురి,నిరాకరి, దారా నరేష్, ప్రసాద్, అశ్వినీత లు, విద్యార్థిని. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ను వేగవంతం చేయాలి

### కలెక్టర్ దివాకర్ టిఎస్

**ఎర్రుపాలెం,జూన్ 25 (జనంసాక్షి):**
ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం సందర్శించారు. ఇటీవల మండల పరిధిలోని ములుగుమాడు గ్రామ రెవెన్యూ పరిధిలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేసిన రీసర్వేకు సంబంధించి రైతులకు నూతన పాసుపుస్తకాలు ఇచ్చే అంశంపై తాసిల్దార్ సునీత ఎలిజబెత్, డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి లతో మాట్లాడారు.అదేవిధంగా మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. త్వరగతిన ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిటి.జ్యోతి, ఆర్ఐ శిరీష, సర్వే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటు కాపాడుకుందాం

### కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల అంజి

### బిఎల్ఏ లకు దిశ నిర్దేశం చేసిన కాపా మండల అధ్యక్షుడు జహీర్

**ములకలపల్లి జూన్ 26 జనంసాక్షి :** మండలంలోని జగన్నాధపురం, పొగళ్లపల్లి లలో ప్రారంభమైన ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహిరుద్దున్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ




కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా హాజరైన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి మాట్లాడుతూ ములకలపల్లి మండలంలో ఉన్న 34 బూతులలో ఉన్న బిఎల్ఎ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ, ప్రతి ఒక్క ఓటు కాపాడుకోవాలని,18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సర్పంచులు కుంజా వినోద్, మడకం రవి లు ఇన్యూమరేషన్ ఫాములు ఓటర్లకు అందజేసినారు. బూత్ లలో బిఎల్ఓ లకి బిఎల్ఏలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాలకుర్తి రత్న భూషణం, బియల్ఏ ములకలపల్లి మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్ చైతన్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావ్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గుంట్రు సాయి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ, కొప్పుల రాంబాబు, మడకం శ్రీనివాస్, రామాచారి, పామర్తి కృష్ణ, మరీదు నాగు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజన్ నేపథ్యంలో అధికారులతో సమీక్షా సమావేశం

**నేరేడుచర్ల జూన్ 25 (జనంసాక్షి)**

రానున్న వర్షాకాలం సీజన్ నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలు మరియు సన్నద్ధత చర్యలపై హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లతో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ,పారిశుధ్య నిర్వహణ,తాగునీటి పరిశుభ్రత,దోమల నివారణ చర్యలు,గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై వార్డుల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని,ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మరియు అదేవిధంగా, జ్వరాలు, డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన మందులు మరియు వైద్య సేవలు



అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 28 తేదీన ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఉపగించుకోవాలని పట్టణ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి , డాక్టర్ పి.నాగిని, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రారంభం

**చంద్రుగొండ, జూన్ 25 (జనం సాక్షి):**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలంలోని 27 పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ పరిశీలించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా నింపి సంబంధిత అధికారులకు తిరిగి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత సిబ్బంది సంపూర్ణ సహకారం అందించాలని తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ కోరారు.



# ఏమి చేశారని రైతు, ప్రజా ఆశీర్వాదం

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 25 ( జనం సాక్షి )**
ఖమ్మం:ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగష్టు లోగా అందుబాటులోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించిందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.కాంగ్రెస్ ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగష్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగష్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది... చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూ పోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి. మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు.రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హాజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హె?ంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారు.ఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు. జవాబుదారీ ఉండేలా సీఎం ప్రకటనలు ఉండాలని కోరారు.

జనంసాక్షి
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం - నల్లగొండ - సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
26 జూన్ 2026


# కళే నా శ్వాస" ఊహే నా ధ్యాస

- రాయనపాటి కార్తీక్ సాయి చేతి నుంచి జాలువారిని చిత్రాలు..
- మాటల్లో చెప్పలేని భావాలను కాగితంపై ఎన్నో అద్భుతాలు..
- కాగితం తెల్లగా ఉండొచ్చు కానీ రంగులతో అందమైన రూపాన్ని సృష్టించాడు..
- నువ్వు గీస్తున్న ప్రతి గీతలో గొప్ప భవిష్యత్తు కనిపిస్తోంది..






**మణుగూరు, జూన్ 25 (జనంసాక్షి):**
పుట్టిన ప్రతి ఒక్కరిలో ఏదో కళ దాగింటుంది అది ఒకరు చెపితే వచ్చేది కాదు స్వతహాగా మనసులోని భావాలను బొమ్మల రూపంలో కళను అద్దటం చాలా అరుదు. అలాంటి వారు ఏ రంగంలోనైనా ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దబడుతారు. చిన్న వయసులో మొదలైన కళా ప్రయాణం? నేడు అవార్డులు అందుకునే స్థాయికి ఎదిగాడు రాయనపాటి కార్తీక్ సాయి చిన్న తనంలోనే బొమ్మలు గీయటం అలవాటుగా చేసుకొని ఇవాళ అందరి మన్ననలు పొందుతున్నాడు.అవార్డులు అందుకున్నాడు. రాయనపాటి శ్రీహరి హేమలత కు మొదటి సంతానంగా జన్మించిన సాయి ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సుందరయ్య నగర్ మణుగూరు మండలంలో అమ్మమ్మ తాతయ్య వెగ్గలం ఝాన్సీ రాణి వెంకటాచారి వద్ద చదువుకొని పై చదువులకోసం వెళ్ళాడు. ఇప్పటి వరకు వందకు పైగా చిత్రాలు గీశారు. ఇందులో హనుమంతుని బొమ్మ , బుల్లెట్ మంచి గుర్తింపు తీసుకొచ్చింది. తను వేసిన చిత్రాలకు అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్న జ్ఞాపకాలను పలువురితో పంచుకున్నాడు.ఇక్కడ గడిపిన క్షణాలు నెమరు వేసుకుంటూ.. మరిన్ని అవార్డులు అందుకునే స్థాయికి ఎదగాలనీ మిత్రులు,కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

**చిన్నతనంలో చిత్రాలు:**
తను మూడో తరగతి చదువుతున్న రోజుల్లో చిన్న చిన్న బొమ్మలు వేసే వాడు అవి చూసి తోటి విద్యార్థులు నవ్వే వారు అప్పుడు అతనికి తెలియదు వాళ్ళు ఎందుకు నవ్వుతున్నారో తల్లి తండ్రులు చూసి ఏంటిరా పిచ్చి గీతాలు అనేవారు. అయినా అతను ఆపలేదు. అలా వేస్తూ వేస్తూ డ్రాయింగ్‌పై ప్రత్యేక ఆసక్తి పెంచుకున్న ఆ కుర్రాడు, నేడు తన కళతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంటున్నాడు. పాఠ్యపుస్తకాలకే పరిమితమవకుండా ఖాళీ దొరికిన ప్రతిసారి కాగితం పెన్సిల్ పట్టుకుని తన ఊహలకు రంగులు అద్దడం అతని అలవాటుగా మారింది.ప్రకృతి దృశ్యాలు, మానవ భావాలు, సామాజిక అంశాలు ఏ అంశమైనా సరే, తన బ్రష్ తో ప్రాణం పోసే నైపుణ్యం అతనిలో చిన్న వయసులోనే కనిపించింది. ఒక్కో చిత్రం పూర్తయ్యే సరికి చూసేవారిని ఆలోచింపజేసేలా ఆకట్టుకునే అందం ఆకర్షించే రంగులతో ఎన్నో కళాఖండాలు అతని చేతి జాలువారినవే...

**తల్లితండ్రుల ప్రోత్సాహంతో ముందుకు :**
తల్లితండ్రుల అపారమైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్ల తనకు ఇష్టమైన కళా మార్గాన్ని ధైర్యంగా ఎంచుకుని ముందుకు సాగుతున్నాడు. ఆ కుర్రాడు. చిన్న వయసులోనే డ్రాయింగ్‌పై చూపిన ఆసక్తిని గుర్తించిన తల్లితండ్రులు, దాన్ని నిర్లక్ష్యం చేయకుండా మరింత పెంపొందించేలా సహకరించారు. అవసరమైన సామగ్రి అందించడం నుంచి, పోటీల్లో పాల్గొనడానికి ప్రోత్సహించడం వరకు ప్రతి అడుగులోనూ అతని వెంటే నిలిచారు.
వారి నమ్మకం, ధైర్యం అతనిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. అదే అతన్ని తన లక్ష్యాల వైపు దృఢంగా నడిపిస్తోంది. తల్లితండ్రుల సహకారంతో మొదలైన ఈ కళా ప్రయాణం, రేపటి రోజుల్లో మరింత వెలుగులు చిందిస్తుందనే నమ్మకం అందరిలోనూ కలుగుతోంది.

**ప్రతిభకు గుర్తింపు:**
అతను గీసిన ప్రతి చిత్రాలకి ప్రశంసల జల్లు కురిపించారు. ఈ ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వివిధ పాఠశాల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. ప్రతి విజయం అతనికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చి, కళపై ప్రేమను పెంచింది. ఈరోజు అతని గీసిన చిత్రాలు ప్రదర్శనల్లో నిలుస్తూ, సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటున్నాయి. చిన్న వయసులోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన ఈ కుర్రాడు, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తూ, "కళే నా శ్వాస" అన్నట్టు తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆశీస్సులు అందిద్దాం... నువ్వు గీస్తున్న ప్రతి గీతలో గొప్ప భవిష్యత్తు కనిపిస్తోంది ఇలాంటి ఎన్నో అద్భుతాలు సృష్టించాలి.

## భద్రాచలంలో ఘనంగా ముప్వా ముఖేష్ - అంజలి మాధవిల నిశ్చితార్థ వేడుక

### వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన శుభ ఘట్టం





**మధిర, జూన్ 25 (జనంసాక్షి):**
ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం వేదికగా సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి స్టాఫ్ రిపోర్టర్ ముప్వ రామకృష్ణ తనయుడు ముఖేష్, అంజలి మాధవిల నిశ్చితార్థ వేడుక అత్యంత అట్టహాసంగా, కన్నుల పండుగగా గురువారం జరిగింది. బంధుమిత్రులు శ్రేయోభిలాషుల సమక్షంలో ఈ శుభ కార్యక్రమం వేద మంత్రోచ్ఛారణల నడుమ అత్యంత వైభవంగా సాగింది.ఈ నిశ్చితార్థ వేడుకకు డిసిసిబి జిల్లా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు రుక్మినమ్మ దంపతులు,మధిర కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు మొండితోక సుధాకర్ మొండితోక నాగరాణి, పల్లపోతు ప్రసాదరావు దంపతులు,చారుగుండ్ల నరసింహ మూర్తి,ముప్వా దుర్గాప్రసాద్ దంపతులు,బెనర్జీ,వాసిరెడ్డి,రావూరి రాము,శ్రీనివాసరావు,జానకి ప్రసాద్,సివి రావు, చెరుకూరు నాగార్జున మక్కెన రాము, వాసిరెడ్డి రవీంద్ర, ముప్వా రామకృష్ణ పూర్వ విద్యార్థి బృందం తదితరులుహాజరయ్యారు.వేడుకను వీక్షించిన అతిథులందరూ ముఖేష్-అంజలి మాధవి జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో,అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఇక తన కుమారుడి నిశ్చితార్థ వేడుకకు విచ్చేసి,నూతన జంటను ఆశీర్వదించిన రాజకీయ,సామాజిక ప్రముఖులకు,శ్రేయోభిలాషులకు జర్నలిస్ట్ ముప్వ రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎం ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

### ఎం ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక సేవలు..

**మణుగూరు, జూన్ 25 (జనంసాక్షి):**
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఘనంగా ప్రారంభించారు. గురువారం మణుగూరు మండలం అశోక్ నగర్ నూతనంగా ఎం ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆసుపత్రిలోని వైద్యుల గది ఔషధాల గది, రక్త పరీక్షల గది అత్యవసర సేవల గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటి వరకు చిన్న చిన్న వ్యాధులకే ప్రజలు జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఒకే చోట అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, డయాగ్నస్టిక్ ల్యాబ్ వంటి విభాగాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. అత్యవసర సేవలు 24 గంటలు పనిచేస్తాయని, ఆధునిక పరికరాలతో వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా మిరియాల నారాయణ గుప్తా 133 వ జయంతి వేడుకలు

**మధిర, జూన్ 25 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీ పరిధి లోని శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో గురువారం కీర్తిశేషులు మధిర గాంధీ బిరుదాంకితులు దేశభక్త, మిరియాల నారాయణ గుప్తా 133 వ జయంతి వేడుకలు కళ్యాణ మండపంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిర్యాల నారాయణ గుప్తా విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వార్డు కౌన్సిలర్లు, పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని మిరియాల నారాయణ గుప్తా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిరియాల నారాయణ గుప్త సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప సభ్యులు మాధవరపు నాగేశ్వరరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, మిరియాల శేషగిరిరావు, వనమా వేణుగోపాలరావు (సూరి), పుల్లఖండం చంద్రశేఖర్, పుల్ల ఖండం సత్యనారాయణ మూర్తి, జగన్మోహన్రావు, నేరెళ్ల శ్రీనివాసరావు, కేతే పల్లిసతీష్, పెరుమాళ్ళ సత్యనారాయణ, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిషోర్, కోనా ధని కుమార్, పాటిబండ్ల సత్యంబాబు, రంగా హనుమంతరావు, బెజవాడ రవి, శీలం నరసింహారావు, రంగా శ్రీనివాసరావు, పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, అద్దంకి రవికుమార్, కరివేద సుధాకర్ , రమణా నాయక్, బెజ్జం రాజు, ధారా నాగార్జున, బోల్లెద్దు విజయ్ కుమారి, దోర్నాల సునీల్ , ములకలపల్లి వినయ్ , వంకాయలపాటి బాబు, కోట డేవిడ్ , దోర్నాల మురళీకృష్ణ, టీవీ రెడ్డి, తోట సాయి, బండారు నరసింహా రావు, యన్నం కోటేశ్వరరావు, మోదుగు బాబు ,తదితరులు పాల్గొని మిరియాల నారాయణ గుప్తా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.





## యువత డ్రగ్స్ బారిన పడవద్దు

### ఎస్సై ముత్తినేని సోమేశ్వర్..

**ఆళ్లపల్లి, జూన్ 25 (జనంసాక్షి):** మండలంలోని మర్కోడు గ్రామంలో డ్రగ్స్ పై యువతకు అవగహన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో. ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని యువత డ్రగ్స్ బారిన పడవద్దని గంజాయి తోటలు వెయ్యరాదని వేసిన ఎడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు డ్రగ్స్ బారిన పడి యువత చెడు దారిలో పడవద్దని అవగాహన కల్పించడం జరిగిందన్నారు దూర ప్రయాణాలకు పోయేటప్పుడు బైకు పై వెళ్తున్న ప్రయాణికులు ఎవరైనా హెల్మెట్ ధరించి వెళ్లాలని అవగాహన కల్పించారు మందు పానీయాలు తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు హెల్మెట్ లేకుండా బైకులపై ఎవరైనా కనిపించిన వారిపై తగు చర్యలు తప్పవని చలానలు కట్టి బైకులు తీసుకువెళ్లాల్చిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు యువత పాల్గొన్నారు.



## ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

కల్లూరు జూన్ 25(జనం సాక్షి) కల్లూరు మండలంలోని గోకవరం(కొత్త నారాయణపురం) గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం లో భాగంగా బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఓటర్ల వివరాల సేకరణ ప్రక్రియను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందజేయడం వంటి అంశాలపై బీఎల్ఓలకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గ్రామస్తులతో మాట్లాడి, ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా సమగ్రంగానిర్వహించబడుతుందని తెలిపారు.

అధికారులు గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, ఎటువంటి లోపాలు లేకుండా నిర్ణీత గడువులోగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## బాధ్యతల స్వీకరణ

**నూతనకల్ జూన్ 25(జనంసాక్షి)** మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా గుగులోతు హరిసింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ అందరూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ ల తో సమన్వయం చేసుకోని పంచాయితీల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పి వారిని శాలువాతో అభినందించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### శ్రీవిద్య జూనియర్ కళాశాలలో డీఎస్పీ అవగాహన

పినపాక, జూన్ 25(జనం సాక్షి): మణుగూరు డీఎస్పీ ఆధ్వర్యంలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న శ్రీవిద్య జూనియర్ కళాశాలలో గురువారం యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమానికి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.







## నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

**ఆళ్లపల్లి,జూన్25( జనంసాక్షి ) ;** మండలంలోని మర్కోడు గ్రామంలో పలు విత్తనాల షాపులలో ఏవో కుమార్ రాజు,ఎస్సై ముత్తినేని సోమేశ్వరావు తనిఖీ చేస్తూ మాట్లాడుతూ విత్తనాల ప్యాకెట్ల మీద ఉన్న క్యూఆర్ కోడ్ ను చెక్ చేసి అలాట్ నెంబర్ సరి అయినదా కాదా అని చూడటం జరిగిందన్నారు కల్తీ విత్తనాలు మండలంలోని రైతులకు అమ్మినట్లు అధిక రేట్లు అమ్మినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు విత్తన దుకాణాల్లో విత్తనాల నిల్వలను పరీక్షించి రైతులకు సకాలంలో విత్తనాలు అందేటట్టు చూడాలని విత్తన డీలర్లకు తెలుపమన్నారు విత్తనాల షాపు డీలర్లు రైతులకు విత్తనాలు అమ్మిన బిల్స్ ఇవ్వాలని విత్తనాలపై అధిక రేట్లు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని షాపు లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని ఆళ్లపల్లి మండల ఏవో కుమార్ రాజు తెలిపారు.

## మాదక ద్రవ్యాల ఉచ్చులో పడోద్దు : టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 25 (జనం సాక్షి )** మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలు లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ.. ఖైదీలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెంట్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, జైలర్ సక్రూ, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఓటు హక్కు

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభం

**భువనగిరి, జూన్ 25 (జనంసాక్షి)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డుకు చెందిన 94, 95, 96 పోలింగ్ బూత్‌ల పరిధిలో బుధవారం సమగ్ర సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, వార్డు కౌన్సిలర్ బింగి నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఈరోజు నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఇంటికి బీఎల్‌వోలు, బీఎల్ఏలు వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. అర్హులైన ఓటర్లు జాబితాలో కొనసాగుతూ, చనిపోయినవారి పేర్లు, ద్వంద్వ నమోదైన ఓటర్ల పేర్లను తొలగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ రాజు, బీఎల్ఏ మొహమ్మద్ అమానుతుల్లా, మోత్కూరి శ్రీనివాస్, ఎంఎస్ రెడ్డి, జెట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.







## స్నేహితుడి కూతురి వివాహానికి ఆర్థిక సాయం అందచేసిన తరగతి స్నేహితులు

**చింతలపాలెం(జనంసాక్షి)**

స్నేహాన్ని కన్నా మిన్న లోకాన ఏమి లేదని ఈ స్నేహితులు తెలియచేశారు. సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, దొండపాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1990-1991 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన రామాపురం గ్రామానికి చెందిన తూమాటి వెంకట కృష్ణమాచారి గత సంవత్సరం బ్రెయిన్ క్యాన్సర్‌తో మరణించారు. కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి తామున్నా మంటూ పాత విద్యార్థులు మానవత్వా న్ని చాటుకున్నారు. ఆయన మరణంతో సదరు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందు ల్లో పడింది. ఈ క్రమంలోనే కృష్ణమాచా రి కుమార్తె వివాహం నిశ్చయమైంది. కృష్ణమాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పదో తరగతి స్నేహితులు (1990-91 బ్యాచ్) అందరూ ఒకటై అండగా నిలిచారు. ?ఆమె వివాహ ఖర్చుల నిమిత్తం 80,000(ఎనభై వేల రూపాయలు)విలువగల వస్తు సామా గ్రిని ఆ కుటుంబానికి అందజేశారు. అ నంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ గొప్ప కార్యక్రమంలో కృష్ణమాచారి స్నేహితు లైన కందిబండ నరసింహారావు, మైల నరసింహారావు, రంగిశెట్టి వీరయ్య, బండారు సత్యనారాయణ, మేకల రామారావు, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, కన్నా సాంబశివరావు మరియు వారి సహచర మిత్రులు తదితరులు పాల్గొన్నారు. స్నేహితుడి కుటుంబానికి వారు చేసిన ఈ సాయాన్ని స్థానికులు ఎంతగానో అభినందించారు.



## అంగరంగ వైభవంగా ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం

**కల్లూరు జూన్ 25 (జనంసాక్షి)**

కల్లూరు మండల పరిధిలోని కిష్టయ్య బంజారా గ్రామానికి చెందిన దోమల ఉదయ భాస్కర్ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో, ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ గృహాన్ని సర్వహంగులతో నిర్మాణం పూర్తి చేసుకున్నారు. దీంతో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు , కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులతో కలసి ఉత్సాహంగా ఇందిరమ్మ నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు , నాయకులు , నోటి కృష్ణారెడ్డి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగం నరసింహ రావు బైర్ల కాంతారావు , కిష్టయ్య బంజర గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

### మహంకాళి రామారావు

**బూర్గంపహాడ్ జూన్ 25 (జనంసాక్షి)**



ఉపసర్పంచ్ ల డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హలో ఉపసర్పంచ్ ? చలో హైదరాబాద్' కార్యక్రమం లో ఉపసర్పంచ్ ల జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు అన్నారు. ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన "హలో ఉపసర్పంచ్ ? చలో హైదరాబాద్" కార్యక్రమంలో మహంకాళి రామారావు పాల్గొని మాట్లాడుతూ ఉపసర్పంచ్‌ల హక్కులకు భంగం కలిగించే విధంగా చెక్ పవర్ రద్దు చేస్తున్నారనే వార్తలను ఖండించారు. ఉపసర్పంచ్‌ల డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉపసర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లను కూడా పొందుపరచాలని కోరారు. గ్రామపంచాయతీల బలోపేతం, ప్రజాప్రతినిధుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వెంటనే అమలు చేయాలని మహంకాళి రామారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం

**కల్లూరుజూన్ 25(జనంసాక్షి)**

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనుల పురోగతిపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రాజెక్టు పరిధిలోని భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పెండింగ్ అంశాలు తదితర విషయాలపై అధికారులతో సమీక్షించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల తాసిల్దార్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎల్వోలు, సూపర్వైజర్లు అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెల్లడి

**భద్రాచలం జూన్ 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియను సంబంధిత బిఎల్వోలు, సూపర్వైజర్లు అర్హులైన ఓటర్లను గుర్తించి తప్పనిసరిగా నమోదు చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా భద్రాచలంలోని అశోక్ నగర్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 167 పరిధిలో ఉన్న తన క్యాంపు కార్యాలయానికి ఎన్యుమరేషన్ ఫారం అందించడానికి వచ్చిన తహసీల్దారు, బిఎల్ఓ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బి ఎల్ ఓ, సూపర్వైజర్లకు పలు సూచనలు ఇస్తూ ఎన్యుమరేషన్ ఫారంలో ఓటర్ల యొక్క వివరాలు పొందుపరిచేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లను పూర్తిస్థాయిలో వివరాలు అడిగిన తర్వాతనే ఎన్యుమరేషన్ ఫారంలో పొందుపరచాలని అన్నారు. అనంతరం భద్రాచలం తహసీల్దారు, బిఎల్వోలు సూపర్వైజర్లు ఎస్ ఆర్ ఎన్ కాలనీలోని 172 పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య కుటుంబ సభ్యులకు ఎన్యుమరేషన్ పారములు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ కోటా రవికుమార్, బిఎల్వోలు రాజేశ్వరి, మంగమ్మ, సూపర్వైజర్లు వరలక్ష్మి, కీర్తి పాల్గొన్నారు.

## విజయమేరీ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### ఎస్సై రావుల నాగరాజు

**నూతనకల్ జూన్ 25(జనంసాక్షి)**

నూతనకల్ మండల కేంద్రంలో విజయ మేరీ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటు వల్ల కలిగే అనర్థాలు, శారీరక, మానసిక ఆరోగ్య నష్టాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ అవగాహనపై వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎస్ఐ విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో విజయ మేరీ స్కూల్ ప్రిన్సిపల్ సుజాత, టీచర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# ఆధునిక ప్రింటింగ్ సేవలతో ముందుకు సాగాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :** ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నాణ్యమైన ప్రింటింగ్ సేవలు అందించడం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఖదీర్ యాడ్స్ నిర్వాహకులు ఖదీర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ లక్ష్మణ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రింటింగ్ సేవలు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నాణ్యత, సమయపాలన, వినియోగదారుల గుర్తింపు లక్ష్యంగా చేసుకుని పని చేస్తే వారి మన్ననలు పొందడంతో పాటు వ్యాపారం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యుత్తమ ఫ్లెక్సీలు, బ్యానర్లు, డిజిటల్ ప్రింటింగ్ సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల నమ్మకమే ఏ వ్యాపారానికైనా ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫరీద్, శేఖర్, మధు, రమేష్, శంకర్, జానకిరాములు, ప్రకాష్, చారి, నిర్వాహకులు లూనావత్ లక్ష్మణ్, రాము, లక్ష్మి, బాలాజీ, కవిత, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28 నుండి పల్స్ పోలియో కార్యక్రమం

### ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన

**నూతనకల్ జూన్ 25 (జనంసాక్షి)**

ఈనెల 28 నుండి 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ ఇవ్వడం జరుగుతుందని సిహెచ్ఓ చరణ్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 3362 మంది ఉన్నారు 28వ తారీకున వేయించుకొని పిల్లలకు 29, 30 తేదీలలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రి వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గజలాపురంలో వైభవంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన

### బుసిరెడ్డి పాండురంగారెడ్డి, తండు సైదులు గౌడ్

**మాడుగులపల్లి, జూన్ 25 (జనంసాక్షి):**

మాడుగులపల్లి మండల పరిధిలోని గజలాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఈ ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ నాయకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి, తండు సైదులు గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య వారు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు సమాజంలో నైతిక విలువలను పెంపొందించడానికి ఇటువంటి భక్తి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు భక్తులు, గ్రామస్తుల అందరి సహకారంతో ఈ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గజలాపురం కౌడిన్య దళం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గుమ్మడివెల్లి గ్రామ ప్రజలకు మొహర్రం శుభాకాంక్షలు

### మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ



**దేవరకొండ, జూన్ 25(జనం సాక్షి )**

పవిత్ర మొహర్రం పండుగ సందర్భంగా కొండ మల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామ ప్రజలందరికీ దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర సందర్భంగా శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం మన సమాజంలో మరింత పెంపొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తూ, మొహర్రం పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన గుమ్మడవల్లి గ్రామంలో మొహర్రం వేడుకలు ఇంత వైభవంగా నిర్వహించడం మన గ్రామానికే గర్వకారణం అన్నారు.ముహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహర్రం అని, ఇంత అభివృద్ధి చెందిన టెక్నాలజీ రోజులలో కూడా లాల్ సవార్ ను చూడటానికి ఇష్టపడేవారు వేల సంఖ్యల్లో ఉన్నారన్నారు.

## ఘనంగా డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట (జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, 18వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.పలువురు నాయకులు, అభిమానులు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పటల్ లో రోగులకు పండ్ల పంపిణీతోపాటు, కాసరబాద్ రోడ్ లోని అపూర్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పేదలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజాసేవలో నిరంతరం సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని అన్నారు. అందరూ తన వాళ్లే అంటూ వైద్య రంగంలో, అటు రాజకీయ రంగంలో రాణిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో అన్ని వర్గాల గొంతుకై ఉన్నత పదవులు పొందాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ప్రజలకు నిరంతరం సేవలు అందించాలని కోరారు. శ్రీకృష్ణ ట్రస్ట్ ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు, పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, లింగమంతుల దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్యా కరుణాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యలగబోయిన మధు యాదవ్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, మాలోతు కమల్ చంద్రు నాయక్, నాయకులు బోల్క వెంకట్, వీరబోయిన లింగయ్య యాదవ్, తూము వెంకన్న, కోడి లింగయ్య,బడుగుల సైదులు, కంచుగట్ల జానయ్య, ఉగ్గం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి:తాహిసిల్దార్ దశరథ

**వలిగొండ , జున్ 25( జనం సాక్షి )**



మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక తాహిసిల్దార్ దశరథ నాయక్ మండలంలోని నాగారం గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రం 233 ను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. అంతేకాకుండా అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి ఆధార్ ఓటర్, ఐడి డాక్యుమెంట్లు సమాచారం అందించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ పక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## గుడిపల్లి లో "సర్ " ఫారాలు పంపిణీ

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,జూన్ 25(జనంసాక్షి)**



గుడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం చేపటినట్టువంటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రత్యేక సమగ్రా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ వివరాలు,ధృవీకరణ మార్పులు మరియు కొత్త వివరాలు నమోదు గురుంచి గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు సర్ ఫారాలు అందించారు.ఈ కార్యక్రమాలో అసిస్టెంట్ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ దీవెన మధుహాసిని,సూపర్వైజర్ ఎండి.ఫసహాద్అలీ ఆపరేటర్ వివేక్,బిఎల్ఓ ఎర్ర అలివేలు,గుడిపల్లి గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి,ఏడవ వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ,గ్రామ ఓటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యం

**○ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్**

**○పాఠశాలలో వాటర్ ఫిల్టర్, టైలు, బెల్టులు ఏర్పాటు చేస్తాం**

**చౌటుప్పల్ జూన్ 25(జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని వసతులతో అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల యాజమాన్యం నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు టైలు, బెల్టులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, ఉన్నత విద్యార్హతలు





కలిగిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు.

# వీరారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఉస్తెల సృజన

**చింతలపాలెం(జనంసాక్షి)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు.ఈ సందర్భంగా గురువారం వీరారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిపిఐ, కాంగ్రెస్ కార్మికులు, కుల సంఘాల పలు వురు నాయకులు మాట్లాడుతూ ఆనా డు రైతుల కోసం,కార్మికుల కోసం,పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా చేత బట్టి పోరాటాలు చేసిన విప్లవ యోధు డు వీరారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నా రు.చివరి శ్వాస వరకు తన రాజకీయ జీవితంలో ఎర్రజెండాను నమ్ముకుని సిపిఐ పార్టీలోనే కొనసాగిన గొప్ప వ్యక్తి వీరారెడ్డి ఆయన చూపించిన బాటలో నడుచుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి,గ్రామ కార్యదర్శి గంధం మంగయ్య,సిపిఐ పార్టీ మండల నాయకులు చిత్తలూరి వీరబాబు,షేక్ అబ్దుల్ భాష,తాలూరి సత్యం,భీమ్ శెట్టి సత్యం,దొంగల అంక రాజు,భీమిశెట్టి పద్మ,చిలక ఏసు,గంధం కొండలు, భుక్యా రామారావు,తోకల సైదులు,షేక్ మైబు,తాళ్లూరీ శ్రీనివాస రావు,చింతల కృష్ణ,సాయి,గురవయ్య, రావుల పెద



నరసయ్య,మామిడి శీను, ధనుంజయ రెడ్డి,కొండారెడ్డి,మగ్దమ్ రెడ్డి, కొండలు,వివిధ రాజకీయ పార్టీల నాయ కులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొ ని విజయవంతం చేశారు.





**యువతకు అందుబాటులో ఆధునాతన క్రీడా సామాగ్రి**

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సన్నీ స్పోర్ట్స్ షాపును ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణ యాజమాన్యం సురేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. యువతకు ఆధునాతనమైన అన్ని రకాల క్రీడా సామాగ్రిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.క్రీడాకారులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిలీప్ రెడ్డి, తన్వీర్ హుస్సేన్ సయ్యద్, జహీర్, రాజేష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, గుణగంటి సతీష్, ఆలేటి మాణిక్యం,స్వామి నాయుడు, రాము, విజయరామారావు, నెమ్మాది బిక్షం,రఘు,శ్రీను, ప్రవీణ్,వేణు,వీరయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో కిరాణా షాపులో చోరీ

**సీసీ కెమెరాలు ఉన్నా లెక్కచేయని దొంగలు**

**మేళ్లచెరువు జనంసాక్షి**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీరామా కిరాణా షాపులో రాత్రి 8 గంటల 30 నిమిషాలకు దొంగతనం జరిగింది. షాపు ప్రొప్రైటర్ సంగయ్య వివరాల ప్రకారం దుండగులు షాపులో నుంచి రూ.20,000 నగదు ఎత్తుకెళ్లారు. షాపులో సీసీ కెమెరాలు పనిచేస్తున్నా దొంగలు ఏమాత్రం లెక్కచేయకుండా చోరీకి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ ఫుటేజీని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఉన్నా దొంగతనాలు జరగడంతో మెయిన్ రోడ్డు వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.






# ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోండి

**సంజీవ్ కుమార్, దేవరకొండ తహసీల్దార్**

**దేవరకొండ,జూన్ 20(జనంసాక్షి)**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) సందర్భంగా ప్రజలకు అవసరమైన సమాచారం, సందేహాల నివృత్తి మరియు దరఖాస్తుల స్వీకరణ కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ సంజీవ్ కుమార్ కోరారు. ఓటరు నమోదు, పేరు మార్పు, చిరునామా సవరణ, కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన వంటి సేవలు హెల్ప్ డెస్క్‌ల ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు.

**చందంపేట తహశీల్దార్ గా తోడేటి సత్యనారాయణ**

**చందంపేట జూన్ 25 (జనంసాక్షి)**



చందంపేట మండల నూతన తహసీల్దార్‌గా తోడేటి సత్యనారాయణ గురు వారం బాధ్యతలను చేపట్టారు.గతంలో షామీర్పేట్ లో పనిచేసి చందంపేట కు బదిలీ పై వచ్చారు.ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శ్రీధర్ బాబు ఆర్డీవో గా పదోన్నతి రావడం తో సిద్దిపేట జిల్లాకు వెళ్లారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం. రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

# కొత్త పరిశ్రమల ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు త్వరగా మంజూరు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు**

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 25 (జనంసాక్షి)**

కొత్త పరిశ్రమల ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు త్వరగా మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన డీఐపీసీ మరియు టీఎస్ ఐపాస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో కొత్త పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే అంశంపై చర్చించారు. టీఎస్ ఐపాస్ కింద వచ్చిన కొత్త పరిశ్రమల ప్రతిపాదనలను పరిశీలించి, అర్హత కలిగిన వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న టి-ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీకి చెందిన 12 మంది నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రూ. 35,00,000 మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా ఆత్మనిర్భరంగా మారేలా ప్రోత్సహిస్తుందని. ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా



పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# తమ్మడపల్లిలో అక్రమ వెంచర్?

- పేదలకు పంపిణీ చేసిన భూమిపై మళ్లీ వెంచర్ ఏర్పాటు యత్నం
- సర్వే నంబర్లు 80, 81లో అక్రమ కబ్జా ఆరోపణలు
- చారిత్రక ఆనవాళ్లు, కాలువలు ధ్వంసం
- అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్

# పేదల భూమి కబ్జా భాగోతం

## తమ్మడపల్లిలో హెచ్ఎండిఎ వెంచర్ బాగోతం బట్టబయలు?





**మర్రిగూడ, జూన్ 25 (జనం సాక్షి):** మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేసిన భూమిని లక్ష్యంగా చేసుకుని అక్రమ హెచ్ఎండిఎ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సర్వే నంబర్లు 80, 81లోని భూములపై కొందరు అక్రమంగా వెంచర్ పనులు చేపట్టడంతో గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. గ్రామస్తుల కథనం ప్రకారం, తమ్మడపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 80, 81లో సుమారు ఏడు ఎకరాల భూమిని ప్రభుత్వం 1986 జూన్ 27న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా స్వాధీనం చేసుకుని, అదే ఏడాది సెప్టెంబర్ 12న అధికారికంగా కొనుగోలు చేసింది. అనంతరం 1987 ఫిబ్రవరి 21న ఆ భూమిని అభివృద్ధి చేసి పేదలకు ఇండ్ల స్థలాలుగా పట్టాలు పంపిణీ చేసినట్లు గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం ఇదే భూమిని కొందరు తమదిగా చూపిస్తూ హెచ్ఎండిఎ అనుమతులు ఉన్నాయని ప్రచారం చేస్తూ వెంచర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జేసీబీలు, ట్రాక్టర్లతో భూమిని చదును చేస్తున్నారని, వ్యవసాయ భూమిని నాన్-అగ్రికల్చర్‌గా మార్చకుండా, సంబంధిత శాఖల అనుమతులు పొందకుండానే పనులు చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంచర్ పనుల పేరుతో గ్రామ చారిత్రక ఆనవాళ్లు, పురాతన బురుజులు, దేవాలయ స్థలాలు, గ్రామకంఠం భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సాగునీటికి కీలకమైన ఇరిగేషన్ కాలువలను పూడ్చివేస్తున్నారని, చిన్న చిన్న కాలువలు, బావులను మట్టితో నింపేస్తున్నారని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వెంచర్‌గా మార్చాలంటే ముందుగా నాన్-అగ్రికల్చర్ కన్వర్షన్ పూర్తి చేసి, డీటీసీపీ లేదా హెచ్ఎండిఎ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే ఈ పనులకు అలాంటి అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సర్వే నంబర్లు 80, 81లోని భూముల యాజమాన్యం, భూస్వభావం, ప్రభుత్వ స్వాధీనం, పట్టాల పంపిణీ తదితర అంశాలపై అధికారులు అధికారికంగా స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ భూమి వ్యవహారంపై పలు ఫిర్యాదులు జిల్లా అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. అక్రమ వెంచర్, భూమి కబ్జా, చారిత్రక సంపద ధ్వంసం వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### చారిత్రక ఆనవాళ్లు, కాలువలు ధ్వంసం

వెంచర్ పనుల పేరుతో గ్రామంలోని చారిత్రక ఆనవాళ్లు, పురాతన బురుజులు, దేవాలయాల స్థలాలు, గ్రామకంఠం భూములు కబ్జాకు గురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొలిచే బాలమ్మ, మైసమ్మ దేవతలకు సంబంధించిన ఆలయ స్థలాలు కూడా ప్రభావితమవుతున్నాయని వారు పేర్కొంటున్నారు. రైతుల సాగునీటికి కీలకమైన ఇరిగేషన్ కాలువలను పూడ్చివేస్తున్నారని, చిన్న చిన్న కాలువలు, బావులను మట్టితో నింపేస్తున్నారని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో భవిష్యత్తులో వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.









### అనుమతులపై సందేహాలు :

నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వెంచర్‌గా మార్చాలంటే ముందుగా నాన్-అగ్రికల్చర్ కన్వర్షన్ పూర్తి చేసి, డీటీసీపీ లేదా హెచ్ఎండిఎ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే తమ్మడపల్లిలో జరుగుతున్న పనులకు సంబంధించి అలాంటి అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఎండిఎ అప్రూవల్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ భూమి వ్యవహారంపై పలు ఫిర్యాదులు జిల్లా అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. అక్రమ వెంచర్, భూమి కబ్జా, చారిత్రక సంపద ధ్వంసం వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే నంబర్లు 80, 81లోని భూముల యాజమాన్యం, భూస్వభావం, ప్రభుత్వ స్వాధీనం, పట్టాల పంపిణీ తదితర అంశాలపై అధికారులు అధికారికంగా స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.